ChimataMusic.com
Patha Patala Parnasala

# ఎలా ఎలా దాచావు అలవికాని అనురాగం.. ఇన్నాళ్ళూ.. ఇన్నేళ్ళూ

చిత్రం: గోరింటాకు (1979)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి

పల్లవి:

ఎలా ఎలా దాచావు అలవికాని అనురాగం.. ఇన్నాళ్ళూ.. ఇన్నేళ్ళూ

ఎలా ఎలా దాచావు అలవికాని అనురాగం.. ఇన్నాళ్ళూ.. ఇన్నేళ్ళూ

ఇన్నాళ్ళూ.. ఇన్నేళ్ళూ

చరణం 1:

ChimataMusic.com

పిలిచి పిలిచినా.. పలుకరించినా.. పులకించదు కదా నీ ఎదా

ఉసురుసురనినా.. గుసగుసమనినా.. ఊగదేమది.. నీ మదీ

Patha Patala Parnasala

నిదురరాని నిశిరాతురులెన్నో.. నిట్టూరుపులెన్నో

నోరులేని ఆవేదనలెన్నో.. ఆరాటములెన్నో

ఎలా ఎలా దాచావు అలవికాని అనురాగం.. ఇన్నాళ్ళూ.. ఇన్నేళ్ళూ

ఇన్నాళ్ళూ.. ఇన్నేళ్ళూ

చరణం 2:

తలుపులు తెరుచుకుని వాకిటనే నిలబడతారా ఎవరైనా!

తెరిచి ఉందనీ వాకిట తలుపు.. చొరబడతారా ఎవరైనా!!

దొరవో.. మరి దొంగవో

దొరవో.. మరి దొంగవో

దొరికావు ఈనాటికీ

దొంగను కాను.. దొరనూ కాను

దొంగను కాను.. దొరనూ కాను.. నంగనాచినసలే కాను

ఎలా ఎలా దాచావు అలవికాని అనురాగం.. ఇన్నాళ్ళూ.. ఇన్నేళ్ళూ

ChimataMusic.com
Patha Patala Parnasala